మోడీ 5 స్టార్ హోటల్ బిల్లు మేమే చెల్లిస్తాం

బెంగళూరు: కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ పులుల పరిరక్షణ సంస్థ నిర్వహించిన ప్రాజెక్ట్ టైగర్ 50వ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు గత ఏడాది మైసూరు వచ్చిన ప్రధాని బస చేసిన ఫైవ్ స్టార్ హోటల్ బిల్లు బకాయిలు రూ. 80 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే వెల్లడించారు.

మత ఆధారిత రిజర్వేషన్లకు నో

- ప్రధాని మోడీ, బిజెపి అధికారంలో ఉన్నంత కాలం అవి ఉండవు
- ఇప్పుడు దేశంలో సాగుతున్నవి 'అభివృద్ధి రాజకీయాలు'
- వారణాసిలో బిజెపి అధ్యక్షుడు నడ్డా వ్యాఖ్యలు

వారణాసి (యుపి) : ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధికారంలో ఉన్నంత కాలం మతం ఆధారంగా రిజర్వేషన్‌లు ఉండవని బిజెపి అధ్యక్షు డు జెపి నడ్డా సోమవారం విస్పష్టంగా ప్రకటించారు. మతం ప్రాతిపదికగా రిజర్వేషన్ ఇవ్వడానికి ప్రతిపక్షాలు యోచిస్తున్నాయని నడ్డా ఆరోపిస్తూ, 'మతం ఆధారిత రిజర్వేషన్ ఉండకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా రాయడమైంది' అని తెలియజేశారు. నడ్డా వారణాసిలో విలేకరులతో మాట్లాడుతూ, 'ప్రధాని మోడీ, బిజెపి అధికారంలో ఉన్నంత కాలం అటువంటి రిజర్వేషన్ ఉండ దు' అని చెప్పారు. వారణాసి నుంచి మూడవ సారి పోటీ చేస్తున్న మోడీ కోసం ప్రచారం నిమిత్తం నడ్డా నగరానికి వచ్చారు. 'మన దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన, బాగా వెనుకబడిన తరగతులు రిజర్వేషన్‌ను హస్తగతంచేసుకోవడానికి ఎవ్వరినీ మేము అనుమతించం. జూన్ 4న ప్రతిపక్షాలకు ఏమి జరుగుతుందో మీరు చూస్తారు' అని నడ్డా విలేకరులతో అన్నారు. నడ్డా వారణాసిలో మేధావులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'సుదీర్ఘ కాలం రాజకీయాలు అంటే 'విభజించు పాలించు' అని, కాని ఇప్పుడు 'అభివృద్ధి రాజకీయాలు సాగుతున్నాయి' అని చెప్పారు. 'పది సంవత్సరాల క్రితం రాజకీయ పరిస్థితి ఏమిటి' అని ఆయన అడిగారు. భారత్‌ను అవినీతి దేశాల్లో ఒకటిగా పరిగణిస్తుండేవారని, అయితే, సామాన్య మానవుడు రాజకీయాల పట్ల అనాసక్తిగా ఉంటుండడం పెద్ద సమ స్య అని, అతని నమ్మకాన్ని వమ్ము చేశారని ఆయన పేర్కొన్నారు. 'ఇది ప్రజాస్వామ్యానికి ముప్పుగా తయారైంది. కాని గడచిన పది సంవత్సరాల్లో ప్రధాని మోడీ దేశ అభివృద్ధి గురించి సామాన్య జనంలో నమ్మకం పాదుకొల్పారు' అని నడ్డా చెప్పారు. గతంలో కుల తత్వా న్ని వ్యాపింపచేస్తున్న ప్రతిపక్షాలు మతం, ప్రాంతం ఆధారంగా చీలికలు తీసుకురావడానికి 'విభజించి పాలించు' విధానాన్ని అనుసరించాయి. ఈనాడు అభివృద్ధి రాజకీయాలు సాగుతున్నాయి. ఇందుకు 'సబ్‌కా సాథ్, సబ్ కా ప్రయాస్, సబ్‌కా విశ్వాస్' (ప్రతి ఒక్కరి మద్దతు, కృషి, విశ్వాసం) ప్రాతిపదిక' అని ఆయన తెలిపారు. 'జూన్ 1న మీరు అందరూ బిజెపికి వోటు వేసినప్పుడు అభివృద్ధి భారతానికి పునాది పడుతుంది' అని ఆయన సూచించారు. 'బ్రిక్స్ గాని, జి 7 గాని, జి 20 గాని భారత్ ప్రాతినిధ్యం లేని అంతర్జాతీయ వేదిక ఏదీ లేదు. మనం గతంలో సభ్యులం కాని చోట్ల ఇప్పుడు ప్రత్యేక ఆహ్వానితులం' అని నడ్డా తెలియజేశారు. కేవలం తొమ్మిది మాసాల్లో రెండు కొవిడ్ వ్యాక్సిన్లు దేశంలో తయారయ్యాయని, మహమ్మారి సమయంలో ప్రభుత్వం రెండు డోసులు వ్యాక్సిన్ వేయించిందని, ఆ తరువాత 140 కోట్ల మందికి బూస్టర్ డోస్‌లతో రక్షణ కల్పించడమైందని ఆయన తెలిపారు. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వాషింగ్టన్‌కు వెళుతుండేటప్పుడు ఆయన మాకు ఉగ్రవాదులు, పాకిస్తాన్ నుంచి ముప్పు ఉందని చెబుతుండేవారు. ఎటువంటి ముప్పు లేదని ప్రధాని మోడీ చెప్పారు. సర్జికల్ దాడులు, వైమానిక దాడులను ఎలా చేయాలో మాకు తెలుసు. వారి భూభాగంలోకి ప్రవేశించి హతమారుస్తాం' అని నడ్డా తెలిపారు. ఆయుష్మాన్ యోజన, ఉజ్వల్ యోజన, ప్రధాన్ మంత్రి ముద్ర యోజన సహా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలన ఉంచి ప్రజలు పొందుతున్న ప్రయోజనాల గురించి కూడా బిజెపి అధ్యక్షుడు మాట్లాడారు. ప్రధాని మోడీ తరఫున ఎన్నికల ప్రచారానికి వారణాసి వచ్చిన నడ్డా కాల భైరవ గుడిలో ప్రార్థనలు జరిపారు. ప్రధాని మోడీ బరిలో ఉన్న వారణాసిలో జూన్ 1న పోలింగ్ జరగనున్నది. ఈ సీటుకు తమ అభ్యర్థిగా కాంగ్రెస్ తమ యుపి శాఖ అధ్యక్షుడు అజయ్ రాయ్‌ని నిలబెట్టింది.

పంజాబ్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తారట!

అమిత్ షా బెదిరిస్తున్నారన్న కేజ్రీవాల్

అమృత్‌సర్ : లోక్‌సభ ఎన్నికల అనంతరం పంజాబ్‌లోని భగవంత్ మాన్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా బెదరించారని, దేశం నియంతృత్వంలో ఉందని ఇది సూచిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ సోమవారం ఆరోపించారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఆదివారం లూధియానాలో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ, పంజాబ్‌లో బిజెపి లోక్‌సభ అభ్యర్థుల విజయాన్ని సాధ్యం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'బిజెపి విజయం అనంతరం భగవంత్ మాన్ ప్రభుత్వం ఎంతో కాలం కొనసాగదు' అని ఆయన సూచించారు. కేజ్రీవాల్ సోమవారం అమృత్‌సర్‌లో వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ, 'అమిత్ షా మాటలను మీరు విన్నారా? ఆయన ఒక హెచ్చరిక చేశారు. ఆదిలో ఆయన పంజాబీలను దూషించారు. జూన్ 4 తరువాత పంజాబ్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామనిఆయన బెదరించారు. భగవంత్ మాన్ జూన్ 4 తరువాత ఎంతో కాలం ముఖ్యమంత్రిగా కొనసాగరు' అని కేజ్రీవాల్ చెప్పారు.

LOSS OF SHARE CERTIFICATE

I, Venugopal Bung lost a bag containing Original Share Certificates of the 5 Companies mentioned below while I was travelling from my residence Kabutarkhana to Moosa Bowli on Friday, 24-5-2024. I tried my best to trace the same but failed to trace it.

S.No	Name of the Company	Name of the Shareholder	Folio No.	No. of Shares
1	TCI Express Ltd.	Venugopal Bung	TEL0025345	82
2	Transport Corporation Of India Ltd.	Venugopal Bung	0012107	165
3	Shreyans Industries Ltd	Venugopal Bung	8707	50
4	JSW Steel Limited	Venugopal Bung	SW0418110	610
5	APAR Industries Ltd.	Venugopal Bung	V0000861	12
6	Kakatiya Cement Sugar & Industries Limited	Usha Bai Bung	00034483	04

If anybody find the same please return it back to me or contact me.

VENUGOPAL BUNG
Mobile : 9246341733

రూ.8.68 కోట్ల విలువైన బంగారం పట్టివేత

ముంబై ఎయిర్‌పోర్టులో స్వాధీనం చేసుకున్న అధికారులు

ముంబై : ముంబై లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు రూ.8.68 కోట్ల విలువైన 10.6 కిలోల బంగారాన్ని, ఎలక్ట్రానిక్స్‌ను, 31 కేసుల్లో విదేశీ కరెన్సీని పట్టుకున్నారు. ఈ పట్టివేతకు సంబంధించి గత నాలుగు రోజుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈమేరకు ముంబై కస్టమ్స్ జోన్ 3 ప్రకటన విడుదల చేసింది. ముడి ఆభరణాలు, బంగారం కడ్డీలు, మైనంలో బంగారం పొడి తదితర విభిన్న రూపాల్లో బంగారాన్ని స్మగ్లింగ్ చేయడాన్ని అధికారులు గమనించారు. ఇవన్నీ ఎలెక్ట్రిక్ ఇరన్‌లోను, ప్రయాణికుని శరీరంలోను దాచి ఉంచారు. నాలుగు సంచుల్లో మైనంలో బంగారం పొడి దాచి ఉంచిన విమానాశ్రయ కాంట్రాక్టు సిబ్బందిని కూడా అధికారులు పట్టుకున్నారు.
దీని విలువ రూ.81.8 లక్ష లు. మరో కేసులో బహ్రెయిన్, మాలే నుంచి వచ్చిన ఇద్దరు భారతీయుల నుంచి వారి శరీరంలో మైనంలో దాచి ఉంచిన 1890 గ్రాముల బంగారం పొడిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజుల ఆపరేషన్‌లో నైరోబి, కొలంబో, దుబాయ్ నుంచి వచ్చిన ఐదుగురు విదేశీయులతోపాటు దుబాయ్, జెడ్డా, షార్జా, సింగపూర్ నుంచి వచ్చిన 14 మంది భారతీయుల నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.
దుబాయ్ నుంచి ప్రయాణించిన ఎనిమిది మంది భారతీయులు ఖరీదైన మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, కాస్మోటిక్స్‌ను పట్టుకున్నారు. వీటి విలువ రూ.1.95 కోట్లు. ముంబై నుంచి దోహాకు వెళ్తున్న ఒక ప్రయాణికుని నుంచి రూ.17.5 లక్షల విలువైన 74,000 కతారీ రియాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఫలితాల తర్వాత ఖర్గే పదవి కోల్పోతారు

అమిత్ షా జోస్యం



కుషీనగర్(యుపి): జూన్ 4న లోక్‌సభ ఎన్నికలు ప్రకటించిన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన పదవిని కోల్పోతారని, అయితే రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని మాత్రం ఓటమికి బాధ్యులను చేయరని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సోమవారం నాడిక్కడ ఆయన ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ మనుషులు విలేకరుల సమావేశం కూడా పెట్టి ఇవిఎంల కారణంగానే తాము ఓడిపోయామని చెబుతారని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఐదు దశల ఎన్నికలకు సంబంధించిన వివరాలు తన వద్ద ఉన్నాయని, మొదటి ఐదు దశలలో ప్రధాని నరేంద్ర మోడీ 310 సీట్లను దాటేశారని షా చెప్పారు. రాహుల్ 40 సీట్లు కూడా దాటలేరని, అఖిలేష్ యాదవ్‌కు 4 సీట్లు కూడా దక్కవని ఆయన జోస్యం చెప్పారు. ఓటమికి అన్నాచెల్లెళ్లను(రాహుల్, ప్రియాంక) నిందించరు కాబట్టి ఖర్గే తన పదవిని కోల్పోతారని ఆయన వ్యాఖ్యానించారు. దళితులు, బెనుకబడిన తరగతులు, గిరిజనులకు ఉద్దేశించిన రిజర్వేషన్లను ప్రతిపక్షాలు గుంజుకుని ముస్లింలకు ఇచ్చేస్తాయని ఆయన ఆరోఇపంచారు. అయితే బిజెపి అది జరగనివ్వబోదని ఆయన స్పష్టం చేశారు.

బిభవ్‌కుమార్ బెయిల్ తిరస్కరణ

న్యూఢిల్లీ : ఆప్ ఎంపి స్వాతి మాలీవాల్‌పై దాడి కేసు లో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సహాయకు డు నిందితుడు బిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ తీస్ హజారీ కోర్టు సోమవారం తిరస్కరించింది. స్వాతిమాలీవాల్ ఫిర్యాదుపై అరెస్టయిన బిభవ్‌కుమార్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బెయిల్ పిటిషన్‌పై కోర్టులో జరిగిన విచారణకు స్వాతి మాలీవాల్ కూడా హాజరయ్యారు. డిఫెన్స్ న్యాయవాది విచారిస్తుండగా ఆమె భోరున విలపించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ట్రోల్ ఆర్మీ ఏదైనా చేస్తుందని ఆమె ఆరోపించారు. '' నిందితుడిని ఆ పార్టీ నాయకులు ముంబై, లక్నో తీసుకువెళ్లారు. నిందితుడు బెయిల్‌పై విడుదలైతే నాకు నా కుటుంబానికి ముప్పు జరుగుతుంది '' అని స్వాతి వాదించారు. కుమా ర్ తరపు న్యాయవాది ఎన్. హరిహరన్ మాట్లాడుతూ మాలీవాల్ కేజ్రీవాల్ అధికారిక నివాసానికి వెళ్లి బిభవ్‌కుమార్‌ను పిలిచారని, ఆ సమయంలో సిఎం నివాసంలో బిభవ్‌కుమార్ లేరని పేర్కొన్నారు. ఎలాంటి అనుమతి లేదా ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా ముఖ్యమంత్రి నివాసానికి స్వాతి వెళ్లారని హరిహరన్ వాదించారు. ఇది ఒకరకంగా నిబంధన ఉల్లంఘించడమేనని నివేదిక కూడా దాఖలైందని చెప్పారు. సిఎం నివాసం దగ్గర భద్రతా సిబ్బంది ఆమెను అడ్డుకోగా వారితో వాదించారని తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలు
మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0499

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (నిర్మాణం), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.01 **NIT నం.:** E(GS)/CN/2024-2025 తేదీ:24-05-2024 **పని పేరు: టెండర్ నం. 01-2024-25-E-GS-CN** విద్యుత్ నిర్మాణం: గూమ్టీలతో సహా రైల్వే స్టేషన్ యార్డుల వద్ద లైటింగ్ ఏర్పాట్లు, ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లు, షామియానాలు మరియు కుర్చీలు మొదలైన వాటితో సహా DG సెట్లతో తాత్కాలిక అంతరాయం లేని విద్యుత్ సరఫరా సదుపాయాల ఏర్పాట్లు. KZJ-KI & KZJ-BPQ విభాగాల మధ్య విద్యుదీకరణతో & WADI వద్ద బైపాస్ లైన్ కొత్త BG మూడవ లైన్‌లో భాగంగా 1. NKD-MABD, 2.MABD (మినహా) - DKJ 3.MMZ-BPA 4.BPA-RECH విభాగాల యొక్క Pre-Pre NI, Pre -NI/NIతో సంబంధించి అధికారులు, సూపర్ వైజర్లు & సిబ్బంది కోసం రవాణా ఏర్పాట్లు అల్పాహారం/మధ్యాహ్న భోజనం/రాత్రి భోజనం ఏర్పాటు, వసతి ఏర్పాటు. **సుమారు విలువ (రూ):** 1,64,51,800/-, **బయానా:** (రూ) : 232300.00/- **డాక్యుమెంట్ ధర** (రూ): లేదు. **పూర్తి చేయు కాలం**:06 (నెలలు), **ముగింపు తేది**:17.06.2024న 15.00గం.లు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ **http://ireps.gov.in** కు లాగిన్ అవ్వండి.
2. ధరావత్తు సొమ్ము మరియు టెండరు పత్రము ధరను కేవలం IREPS ఆన్‌లైన్‌లోని లభించు నెట్‌బ్యాంకింగ్ / గేట్‌వే సదుపాయముల ద్వారా మాత్రమే చెల్లించవలెను.
3. కాగోరు టెండరుదార్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయగలరు.అది టెండరు ముగింపు 15 రోజుల కాలవ్యవధి.
4. టెండరుదారు టెండరు దాఖలు కాల వ్యవధి ప్రారంభ తేది వరకు ఏవేని సవరణల (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతాయి) కోసం గమనించవలెను.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్-I, నిర్మాణం, సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం.437/DRM/W/GNT
PUB/0500

దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు **18-06-2024న 15:30గం.ల** వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.:01. **టెండరు ఐడి:**2691 **Sr DEN/DEN:** వెస్ట్ **పని వివరణ:** GNT: NLPD- NDL: సావల్యపురం మరియు వినుకొండ మధ్య కి.మీ. 75/1-2 వద్ద LC నం.267 స్థానంలో RUB ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు విలువ:** (రూ): 67781708/-, **బిడ్ సెక్యూరిటీ** (రూ): 488900/-

1) ఇ -బిడ్ల ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేది:**18.06.2024న 15:30** గం.ల వరకు. సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) ఏదేని తదుపరి సమాచారం / సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in** ద్వారా తెలియజేయగలరు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూరు

టెండర్ నోటీసు సంఖ్య: CRS-E-11-24-25
PUB/0501

ADEE/CRS/TPTY తరపున మరియు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలుపబడిన టెండర్ సంఖ్యకు ఎదురుగా దిగువ తెలుపబడిన ముగింపు తేదీన **15:00** గంటల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు ఎదురుగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు స్వీకరించబడిన ఏదైనా మాన్యువల్ ఆఫర్ తిరస్కరించబడుతుంది.

క్ర.సం. 01 **పని వివరణ:** టెండర్ సంఖ్య: CRS-E-11-24-25 క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి వద్ద 12 నెలల పాటు రైలు లైటింగ్ దుకాణం యొక్క పైకప్పు విభాగం సంబంధిత కార్యకలాపాల అవుట్ సోర్సింగ్ **సుమారు ధర (రూ)లో:** 1,66,24,287 **బిడ్ సెక్యూరిటీ (రూ) లో:**2,33,100 **పూర్తి చేయు కాలం:** 12 నెలలు **ముగింపు తేదీ:** 15.06.2024 @ 11.00 గంటలు

వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in**
టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ వారి కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి

అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CRS, తిరుపతి

టెండరు ప్రకటన నం. CRS-E-12-24-25
PUB/0502

దిగువ ముగింపు తేది మరియు 15.00 గం.వరకు గల టెండరు నం.కు ఎదురుగా తెలిపిన విధంగా **ADEE/CRS/TPTY** వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు వారి ఒరిజినల్ /సవరించిన బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయవలసివుంటుది. ఈ టెండరు నిమిత్తం మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అటువంటి స్వీకరించిన మాన్యువల్ ఆఫర్లు తిరస్కరించబడతాయి.

క్ర.సం.:01 **పని వివరణ: టెండరు నం.:** CRS-E-12-24-25. ట్రైన్ లైటింగ్ షాప్ అండర్‌ఫ్రేమ్ సెక్షన్‌కు సంబంధించి ఔట్ సోర్సింగ్ కార్యకలాపాలు-క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి వద్ద 12 నెలల వ్యవధికి. **సుమారు వ్యయం (రూ.):** 74,23,827/-, **బిడ్ సెక్యూరిటీ (రూ.):** 1,48,500/-, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **ముగింపు తేది:** 15-06-2024 @ 11.00 గం.లు

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండరు యొక్క పూర్తి వివరాలు లభించే నోటీస్ బోర్డు యొక్క ప్రదేశం: అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి వారి కార్యాలయం.

అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CRS, తిరుపతి

నం.NW/148/WIII/ టెండరు నోటీస్/ 2024-25, తేది: 27-05-2024
PUB/0503

టెండరు వివరాలు ఇప్పటికే **www.ireps.gov.in**లో అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.:01 **టెండరు నం.**T-202425-1-016 **అథారిటీ:** కో-ఆర్డ్ **పని వివరణ:** NED స్టేషన్ - 2 సం॥ల కాలానికి NED స్టేషన్ వద్ద అధికారుల విశ్రాంతి గృహం నిర్వహణ మరియు హౌస్ కీపింగ్. **టెండరు విలువ (రూ.):** 971041.78 , **బయానా (రూ.):** 19400.00, **పూర్తి చేయు కాలం:** 24 నెలలు, **టెండరు ఫారం ధర:** 0

క్ర.సం.:02 **టెండరు నం.**T-202425-3-017 **అథారిటీ:** కో-ఆర్డ్ **పని వివరణ:** కర్నడ్(KMV) స్టేషన్ వద్ద తాత్కాలిక గూడ్స్ షెడ్ లోడింగ్ /అన్‌లోడింగ్ సదుపాయాల అభివృద్ధి. **టెండరు విలువ (రూ.):** 21329450.98 , **బయానా (రూ.):** 256700.00, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండరు ఫారం ధర:** 0

క్ర.సం.01 **టెండరు నం.** T-202425-1-016 **ఇదే తరహా పని (50 లక్షలపైన విలువగలిగినవి):** లేవు
క్ర.సం.02 **టెండరు నం.** T-202425-3-017 **ఇదే తరహా పని (50 లక్షలపైన విలువగలిగినవి):** ఏవేని సివిల్ ఇంజినీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా)

పై టెండరు 18-06-2024న 15.00 గం.లకు ముగుస్తుంది.

A0634 **Sr.DEN/Co-ord/నాందేడ్**

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను దర్శించండి.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172)
2వ అంతస్తు, టిఎస్‌ఆర్‌టిసి కమ్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095, ఫోన్: 040-24651352/ 1325, తెలంగాణ, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

1) CC A/c No. 38099252849 and 2) GECL-WCTL A/c No. 39740290936
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్-1 (05172) కోఠి, హైదరాబాద్-95** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 28.06.2023**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు: మెస్సర్స్ ఓం శ్రీ వెంకటనామేశ్వర ప్రేలమ్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నెం. డి27, ఐడిఎ ఫేజ్ నం. 1, రోడ్ నెం. 6, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, హైదరాబాద్-500055, **మరియు హామీదారులు: (1) శ్రీ రమేష్ బాబు కోట,** ఫ్లాట్ నం. 102, రాగా మనోహర్ అపార్ట్‌మెంట్, జయ భారత్ నగర్, రిషి ఉమెన్స్ కాలేజీ ప్రక్కన, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085. **(2) శ్రీ నాగరాజ్ గౌడ్ కటగొని,** ఇం.నెం. 6-119, ఫ్లాట్ నెం. 119, సర్వే నెం. 51, రోడ్ నెం. 1, న్యూ మధురాపురి కాలనీ, అల్మాస్‌గూడ, సరూర్ నగర్, రంగారెడ్డి-500058 **మరియు:** డోర్ నెం. డి-155, వెంగళరావ్ నగర్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038. **(3) శ్రీ వెంకటేసులు ఆదోని,** ఇం.నం.8-3-224/11/35, 1వ అంతస్తు, మధురా నగర్, నంజీవ్‌రెడ్డి నగర్, హైదరాబాద్-500038. **(4) శ్రీ సూరకంటి గంగా రెడ్డి,** ఇం.నం.1-5-108 7/71, హెచ్‌ఎంటి ఆఫీసర్స్ కాలనీ, ఓల్డ్ అల్వాల్, తిరుమలగిరి, హైదరాబాద్-500010 & **(5) శ్రీమతి విద్యుల్లత గుంత,** ఇం.నెం.11-1-3/1, బాపునగర్, హైదరాబాద్-500035 వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం **తేది: 30.01.2024** నాటికి **రూ.154,43,922/- (రూపాయలు ఒక కోటి యాభై నాలుగు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల ఇరవైరెండు మాత్రమే)** మరియు **31.01.2024** నుండి ఒప్పంద రేటు వంతున భవిష్య వడ్డీ మరియు దానిపై వ్యయాలు మరియు ఖర్చులతో ఖాతా నెం.లు **1) CC A/c No. 38099252849 and 2) GECL-WCTL A/c No. 39740290936** కు సంబంధించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకముదారు **23 మే, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదార్లు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్-1(05172) కోఠి, హైదరాబాద్-500095** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం **తేది: 23.05.2024** నాటికి **రూ. 167,75,231/- (రూపాయలు ఒక కోటి అరవై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ముప్పై ఒకటి మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, అనుషంగిక వ్యయములు, ఖర్చులు, చార్జీలు మొ॥గువాటి క్రింద వర్తించును.
చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్‌సెక్షన్ (8) క్రింద సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను వినియోగించుకొనగలరని రుణగ్రహీత/హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

స్థిరాస్తి వివరణ
ఆస్తి యజమాని: శ్రీ రమేష్ బాబు కోట (హామీదారు):
కూకట్‌పల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సేల్ డీడ్ నెం. 313 ఆఫ్ 2004, తేది: 17.01.2004 ప్రకారం రమేష్‌బాబు కోట తండ్రి కె.గోపాల్ కృష్ణమూర్తి పేరున ఉండి కూకట్‌పల్లి మున్సిపాలిటీ, బాలానగర్ మండలం, హైదర్‌నగర్ గ్రామం, బ్లాక్ నెం.2, జయ భారత్ నగర్ కాలనీ వద్దగల సర్వే నెం.125 భాగం ప్లాట్ నెం.68, ఇం.నెం.1-2-49/ఆర్ఎం/102, రాఘు మనోర్, మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నెం.102 యావత్తు భూమి **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం.125 భాగం, **దక్షిణం:** ప్లాట్ నెం. 68/ఎ, **తూర్పు:** పొరుగువారి ఆస్తి, **పడమర:** రోడ్డు/ఫ్లాట్ నెం.567 నిర్మాణ ఒప్పందం ప్రకారం ఫ్లాట్ నెం.102 **సరిహద్దులు. ఉత్తరం:** ఓపెన్ టు డక్ట్, **దక్షిణం:** ఓపెన్ టు డక్ట్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్.
గమనిక: పరిపాలన కారణముల దృష్ట్యా బ్యాంక్‌చే ఇంతకుముందు తేది.11.09.2023న జారీ చేసిన స్వాధీనత ప్రకటనను ఉపసంహరించుకోవడమైనది.

తేది: 23.05.2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ ఎస్‌బిఐ, ఎస్ఎఆర్‌బి, కోఠి, హైదరాబాద్

HDB FINANCIAL SERVICES హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ : శ్రీబాలాజీ PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500016.

అనుబంధం-IV స్వాధీనతా ప్రకటన
{రూల్ 8(1) చూడండి} (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **రుణ ఖాతా నెం.18449445**కు సంబంధించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారులు అయిన **1) ఎం.కె. ఫుడ్స్ ఫ్లాట్ నెం.601, సర్వే నెం.23, డోర్ నెం.4-403/4 ఇందిరాగాంధీ సొసైటీ, మధుబన్ కాలనీ, గగన్‌పహాడ్, జల్‌పల్లి, హైదరాబాద్ -500025, తెలంగాణ మరియు ఫ్లాట్ నెం 4 మున్సిపల్ నెం.4-1-1233/40, 4వ అంతస్తు, శుభోదయ అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నెం.4-1-1233 మరియు 4-1-1233/1, హైదరాబాద్-500001. 2) ఇర్ఫాన్ అలీ మర్హాని, ఇం.నెం.4-1-1233/40, 4వ అంతస్తు శుభోదయ అపార్ట్‌మెంట్స్, బొగ్గులకుంట, అబిడ్స్, హైదరాబాద్ - 500001. 3) కోమల్ ఇర్ఫాన్ అల్హురాని, ఇం.నెం.4-1-1233/40, 4వ అంతస్తు, శుభోదయ అపార్ట్‌మెంట్స్, బొగ్గులకుంట, అబిడ్స్, హైదరాబాద్ - 500001, తెలంగాణ** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము తేది : **11.03.2024 నాటికి రూ.50,38,758.17 (రూపాయలు యాభై లక్షల ముప్పై ఎనిమిది వేల ఏడు వందల యాభై ఎనిమిది మరియు పైసలు పదిహేడు మాత్రమే)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/ హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **2024 మే 25 రోజున స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ.50,38,758.17 (రూపాయలు యాభై లక్షల ముప్పై ఎనిమిది వేల ఏడు వందల యాభై ఎనిమిది మరియు పైసలు పదిహేడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

సెక్యూరిటీల షెడ్యూల్-1:
ఆస్తి వివరములు : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అబిడ్స్, బొగ్గులకుంట వద్ద మున్సిపల్ నెం. 4-1-1233 మరియు 4-1-1233/1 ఆవరణములో మొత్తం 4019 చ.గ.లకు గాను 40.19 చ.గ.ల అవిభాజ్య వాటాతోపాటు (గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ నెం.10 మరియు కామన్ ఏరియా కలుపుకొని 1300 చ.అ.ల ప్లింత్ ఏరియాతో నిర్మించిన శుభోదయ అపార్ట్‌మెంట్స్ లోని 4వ అంతస్తులో మున్సిపల్ నెం. 4-1-1233/40తో ఫ్లాట్ నెం. 4 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 4 ఎఫ్, ఖాళీ ప్రదేశం మరియు స్టెయిర్ కేస్ మరియు కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్.

తేది: 25.05.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
CIN:L65920TG1923PLC000044
రిజిస్టర్డ్ ఆఫీస్: 1-10-60/3 "సూర్యోదయ", 1వ అంతస్తు, బేగంపేట్, హైదరాబాద్-500016
టెలీ నెం. 040-27760301/27767794, ఇ-మెయిల్: lakshmi_lfic@yahoo.com వెబ్‌సైట్: www.lakshmifinance.org.in

31 మార్చి, 2024 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూనా (మొత్తం రూ.లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసిక ముగింపు 31.03.2024	సంవత్సర ముగింపు 31.03.2024	త్రైమాసిక ముగింపు 31.03.2023
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	355.83	1,488.93	135.10
2	నికర ఆదాయం / (నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్)	176.24	1,281.48	(60.38)
3	నికర ఆదాయం / (నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు తరువాత మరియు / లేదా అసాధారణ ఐటమ్స్)	176.24	1,281.48	(60.38)
4	నికర ఆదాయం / (నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుల తరువాత (మినహాయింపు తరువాత మరియు/లేదా అసాధారణ ఐటమ్స్)	191.59	1,037.74	(33.58)
5	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం కలిగియుండి/ (నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	196.87	1,043.32	(35.34)
6	ఈక్విటీ షేర్ క్యాపిటల్	300.00	300.00	300.00
7	రిజర్వులు: (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి) క్రితం సంవత్సరము ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపడమైనది	0	5,351.40	0
8	ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/-ల చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగుతూ మరియు నిలిపివేసిన వరకు) బేసిక్ & డైల్యూటెడ్	6.38	34.59	(1.12)

గమనికలు:
1. పైన తెలిపిన ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు తేది: 27 మే, 2024న నిర్వహించిన కంపెనీ యొక్క బోర్డ్ డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.
2. కంపెనీ యొక్క సభ్యుల ఆమోదానికి లోబడి బోర్డు సంవత్సర ముగింపు 31 మార్చి, 2024 కొరకు ఒక్కొక్కటి రూ. 10/- ఈక్విటీ షేర్ (ప్రకారం రూ. 4/- (40% చొప్పున, 15% చొప్పున ప్రత్యేక డివిడెండ్‌తో కలుపుకొని) బోర్డు వారు సిఫార్సు చేసినారు.
3. సెబి (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా లిస్ట్ అయిన సంస్థ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) వెబ్‌సైట్‌పై లభ్యమగును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ తరపున
ప్రదేశము: హైదరాబాద్ సం/-
తేది: 27.05.2024 కె. హరిశ్చంద్ర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్ (DIN No. 00012564)

పంకజ్ పాలిమర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105, సూర్యా టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
టెలీ: 040-27897743, 27897744, 27815895, ఇ-మెయిల్: info@pankajpolymers.com, వెబ్‌సైట్: www.pankajpolymers.com
CIN: L24134TG1992PLCO14419 (రూ.లక్షలలో)

31 మార్చి, 2024 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూనా

వివరములు	త్రైమాసికపు ముగింపు 31.03.2024 ఆడిట్ అయినవి	త్రైమాసికపు ముగింపు 31.12.2023 ఆడిట్ కానివి	త్రైమాసికపు ముగింపు 31.03.2023 ఆడిట్ అయినవి	సంవత్సరపు ముగింపు 31.03.2024 ఆడిట్ అయినవి	సంవత్సరపు ముగింపు 31.03.2024 ఆడిట్ అయినవి
ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరము)	49.58	49.13	97.68	257.64	292.13
నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము మినహాయించబడిన ఐటమ్స్)	(6.18)	0.20	4.17	(14.21)	5.30
నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయించబడిన ఐటమ్స్ తరువాత)	(6.18)	0.20	4.17	(14.21)	5.30
నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత (మినహాయించబడిన ఐటమ్స్ తరువాత)	(6.18)	0.20	4.17	(12.78)	4.80
ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు కలిగియున్నది. పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత)	(4.75)	0.20	3.74	(12.78)	4.80
ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కోటి రూ.10/-ల చొప్పున)	554.39	554.39	554.39	554.39	554.39
ఇతర ఈక్విటీ				550.71	564.95
ప్రస్తుత కాలనమునకు ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ముఖ విలువ ఒక్కోటి రూ.10/-ల చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.లలో)	(0.09)	0.03	0.07	(0.23)	0.09

గమనికలు:
1. పైన తెలిపినట్లు 31 మార్చి, 2024 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు వివరణాత్మక ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేసినారు. పైన తెలిపిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాతో పాటు ఆడిటర్ రిపోర్టు కూడా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.pankajpolymers.com వద్ద కూడా లభించును.
2. 31 మార్చి, 2024 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సిఫార్సు చేసి మరియు సమీక్షించి మరియు అటు తరువాత 27 మే, 2024న జరిగిన సంబంధిత సమావేశములో కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లు ఆమోదించడమైనది. పైన తెలిపిన ఫలితాలను సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 నిబంధన క్రింద కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు వాటిని సమీక్షించినారు.

బోర్డ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
పంకజ్ గోయల్
ప్రదేశము: సికింద్రాబాద్ మేనేజింగ్ డైరెక్టర్
తేది: 27.05.2024 DIN : 00010059

LIKHITHA Fueling The Future
లిఖిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 8-3-323, 9వ అంతస్తు, వాసవీస్ MPM, గ్రాండ్, అమీర్‌పేట్ క్రాస్ రోడ్స్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, టిజి- 500073, ఇండియా
వెబ్‌సైట్ : www.likhitha.co.in ఇ-మెయిల్ : cs@likhitha.in (CIN: L45200TG1998PLC029911)

తేది : 31 మార్చి, 2024 నాటి ఆడిట్ అయిన త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆర్థిక ఫలితాల నమూనా (మొత్తములన్నియు INR లక్షలు షేర్ డేటా మినహా మరియు ఏవైనా తెలిపినచో)

స్వతంత్ర:

వివరములు	త్రైమాసికపు ముగింపు: మార్చి 31, 2024 నాటి త్రైమాసికపు ముగింపు (ఆడిట్ అయినవి)	త్రైమాసికపు ముగింపు: డిసెంబర్ 31, 2023 నాటి త్రైమాసికపు ముగింపు (ఆడిట్ కానివి)	త్రైమాసికపు ముగింపు: మార్చి 31, 2023 నాటి త్రైమాసికపు ముగింపు (ఆడిట్ అయినవి)	సంవత్సరపు ముగింపు: మార్చి 31, 2024 నాటి సం॥పు ముగింపు (ఆడిట్ అయినవి)	సంవత్సరపు ముగింపు: మార్చి 31, 2023 నాటి సం॥పు ముగింపు (ఆడిట్ అయినవి)
మొత్తం ఆదాయం	12,312.56	10,215.15	10,116.48	42,818.23	35,861.52
నికర లాభం, (పన్నుకు పూర్వము, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్)	2,656.72	2,287.45	2,148.58	8,981.10	7,916.61
నికర లాభం పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	2,656.72	2,287.45	2,148.58	8,981.10	7,916.61
నికర లాభం పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	1,872.32	1,604.72	1,623.71	6,603.06	6,004.37
మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	1,881.42	1,604.72	1,615.34	6,612.15	5,996.02
పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క ఈక్విటీ షేర్‌కు రూ.05 చొప్పున)	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50
రిజర్వులు (క్రితం సంవత్సరం ముగింపు బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	29,044.13	23,035.19
ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.05/-లకు చొప్పున) (సం॥కు కాదు)					
బేసిక్ :	4.75	4.07	4.12	16.74	15.22
డైల్యూటెడ్	4.75	4.07	4.12	16.74	15.22

ఏకీకృత:

వివరములు	త్రైమాసికపు ముగింపు: మార్చి 31, 2024 నాటి త్రైమాసికపు ముగింపు (ఆడిట్ అయినవి)	త్రైమాసికపు ముగింపు: డిసెంబర్ 31, 2023 నాటి త్రైమాసికపు ముగింపు (ఆడిట్ కానివి)	త్రైమాసికపు ముగింపు: మార్చి 31, 2023 నాటి త్రైమాసికపు ముగింపు (ఆడిట్ అయినవి)	సంవత్సరపు ముగింపు: మార్చి 31, 2024 నాటి సం॥పు ముగింపు (ఆడిట్ అయినవి)	సంవత్సరపు ముగింపు: మార్చి 31, 2023 నాటి సం॥పు ముగింపు (ఆడిట్ అయినవి)
మొత్తం ఆదాయం	12,316.42	10,215.76	11,845.01	42,685.83	36,918.98
నికర లాభం, (పన్నుకు పూర్వము, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్)	2,555.54	2,286.89	2,287.71	8,967.53	8,145.93
నికర లాభం పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	2,555.54	2,286.89	2,287.71	8,967.53	8,145.93
నికర లాభం పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	1,768.18	1,604.57	1,673.18	6,522.69	6,029.68
మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	1,773.92	1,604.57	1,664.82	6,528.43	6,021.33
పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క ఈక్విటీ షేర్‌కు రూ.05 చొప్పున)	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50
రిజర్వులు (క్రితం సంవత్సరం ముగింపు బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	28,980.58	23,035.55
ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.05/-లకు చొప్పున) (సం॥కు కాదు)					
బేసిక్ :	4.48	4.07	4.24	16.58	15.28
డైల్యూటెడ్	4.48	4.07	4.24	16.58	15.28

పైన తెలిపిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సిఫార్సు చేయగా తేది : 27 మే, 2024న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.
గమనిక : సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు వార్షిక ముగింపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. పైన తెలిపిన వివరణాత్మక త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్‌ల వద్దకూడా లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
లిఖిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
సం/-
తేది: 27/05/2024 జి. శ్రీనివాస రావు
ప్రదేశము: హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్
DIN : 01710775